## విద్యార్థులు నూతన మార్గాలను అన్వేషిస్తూ వ్యవస్థాపకులుగా తయారు కావాలి

## - పద్మశ్రీ డాక్టర్ బి.వి. ఆర్. మోహన్ రెడ్డి

కాకినాడ సిటీ, నవంబర్ 22 ,( ప్రభాతవార్త) : ఆదిత్య డిగ్రీ కళాశాలలో సైంట్ (పూర్వపు ఇన్ఫో టెక్) వ్యవస్థాపక చైర్మన్, పద్మశ్రీ డాక్టర్ బి. వి. ఆర్.మోహన్ రెడ్డి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు వ్యవస్థాపకులుగా తయారు కావాలనే ఆలోచన అంతర్లీనంగా రావాలని అన్నారు. వ్యవస్థాపకుని యొక్క లక్ష్యం డబ్బు సంపాదించడమే కాదని తన చుట్టువక్కల ఉన్న సమాజాన్ని,ప్రాంతాలను అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. నవతరం వ్యవస్థాపకులు పాత సిద్ధాంతాలను కొత్తగా అన్వయించి అభివృద్ధి సాధించాలని తెలిపారు.కొత్త ఆలోచనలతో నూతన మార్గాలను అన్వేషించాలని తెలిపారు. అనంతరం డాక్టర్ బి. వి. ఆర్.మోహన్ రెడ్డి తమ అనుభవాలను విలువైన సూచనలు సలహాలను అందించారు. విద్యార్దులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ తన జీవితం లో ఎదుర్కొన్న ఎత్తుపల్లాలను సవాళ్ళను వివరించారు. సవాళ్లను అధిగమించి విజయపథంలో పయనించిన అంశాలతో సాగిన ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉత్సాహాన్ని ఉత్తేజాన్ని అందించింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆదిత్య డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి మాట్లాడుతూ ఐ టీ రంగంలో ఎంతో మందికి మార్గదర్శకులు , గురుతుల్యులు అయిన డాక్టర్ బి.వి. ఆర్.మోహన్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావడం చాలా ఆనందమని అన్నారు. విద్యార్థులు వ్యవస్థాపకులుగా ఎదగడానికి ఈ కార్యక్రమం వారధి కావాలని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ఐటి ప్రమోషన్స్ జనరల్ మేనేజర్ వి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నూతన వ్యవస్థాపకులకు ప్రభుత్వము ఏ విధమైన ప్రోత్సాహకాలను అందిస్తుందో తెలియపరిచారు. స్థానికంగా కూడా మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ వ్యవస్థాపకులుగా తయారు కావడానికి , నూతన పరిశ్రమల స్థాపనకు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని కాకినాడలో స్థానిక వనరులను ఉపయోగించి ఎదగవచ్చని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదిత్య కాలేజీస్ అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ డిగ్రీ ప్రథమ సంవత్సరం నుండి ఆదిత్య విద్యార్థులకు అందిస్తున్న ఐటీ మరియు సాఫ్ట్వేర్ శిక్షణను గురించి, నిర్వహిస్తున్న ప్రాజెక్టుల గురించి తెలిపారు. విద్యార్థులు సాఫ్ట్వేర్ కంపెనీ వ్యవస్థాపకులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి అవకాశం ఇచ్చిన ఆదిత్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య విద్యాసంస్థల అధినేత డా.ఎన్. శేషారెడ్డి, ప్రిన్సిపాల్స్ కరుణ, బ్యులా, డాక్టర్ రమేష్ , సత్యనారాయణ , ఇన్చార్జి మూర్తి విభాగాధిపతులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ కార్యవర్గం అధ్యక్ష ,కార్యదర్శులు గా అరిగెల,దొమ్మేటి.

అమలాపురం, నవంబరు22,ప్రభాతవార్త : ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.స్థానిక లయన్స్ క్లబ్ హాలులో యూనియన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి సుంకర ప్రసాద్ అధ్యక్షతన మంగళవారం జరిగిన కార్తీక వన సమారాధన కార్యక్రమంలో నియోజకవర్గ యూనియన్‌కు ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. నూతన కార్యవర్గాన్ని యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, స్వాతి ప్రసాద్ ప్రకటించారు. గౌరవాధ్యక్షునిగా ఆకుల సత్యనారాయణ, అధ్యక్షునిగా అరిగెల రుద్ర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా దొమ్మేటి వెంకట్, ఉపాధ్యక్షులుగా గుర్రం బాబ్జీ, చొల్లంగి సత్య ప్రసాద్, కోశాధికారిగా గెద్దం సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులుగా నల్లా విజయకుమార్, గంటా అరుణ్‌బాబు, కార్యనిర్వాహక కార్యదర్శిగా దంగేటి శ్రీనివాస్, కార్యదర్శులుగా మాకే శ్రీనివాస్, చింతపల్లి ప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా కట్టా మురళీకృష్ణ, మామిడిశెట్టి విష్ణుప్రసాద్, పెద్దిరెడ్డి రామమూర్తి, పొట్టుపోతు నాగు, కడలి సాయిబాబు, ఆకుల సురేష్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి మండేలా శ్రీరామమూర్తి, ఉమ్మడి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు ,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంజిబాబు, ఐజెయూ సభ్యులు,హుస్సేన్, రాకుర్తి రాంబాబు, సీనియర్ జర్నలిస్ట్ నాయకులు ఎంఎన్వి ప్రసాద్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొర్లపాటి ప్రదీప్‌కుమార్, ఉమ్మడి జిల్లా కోశాధికారి వి వెంకటరత్నం, జగ్గంపేట నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు వెంకట్రావు, రాంబాబు అభినందించారు. ఘనంగా ఎపియుడబ్లూజె కార్తీక వన సమారాధన. అమలాపురంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ నియోజకవర్గ స్థాయి వన సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మండేల శ్రీరామమూర్తి,జిల్లా అధ్యక్షుడు స్వాతి ప్రసాద్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు అంజిబాబు, జిల్లా కార్యదర్శి సుంకర ప్రసాద్, సీనియర్ నాయకులు ఎంఎన్వీ ప్రసాద్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొర్లపాటి ప్రదీప్ కుమార్, ఐజెయు సభ్యులు హుస్సేన్, రాంబాబు, నియోజకవర్గ యూనియన్ సభ్యులు నిమ్మకాయల సతీష్ బాబు, పరసా సుబ్బారావు, కాకిలేటి సూరిబాబు, రంబాల సత్యనారాయణ,ఆకుల సత్యనారాయణ, నాని, రాహుల్, దొమ్మేటి వెంకట్,గంటా అరుణ్, మామిడిశెట్టి విష్ణు ప్రసాద్, మురళి ,జి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## ఏజెన్సీ అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీకు. చిన్నపిల్లలకు ప్రతిరోజు పౌష్టికాహారం సకాలంలో అందించాలి

రంపచోడవరం. నవంబర్ 22 ప్రభాత వార్త : ఏజెన్సీలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు. చిన్నపిల్లలకు ప్రతిరోజు పౌష్టికాహారం సకాలంలో అందించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు, మంగళవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో ఏడు మండలాలకు సంబంధించిన ఐసిడిఎస్. సి డి పి ఓతో యంపిడిఓలతో ఐసిడిఎస్ సూపర్ వైజర్స్ లతో అన్ని గ్రామ సచివాలయాలకు సంబంధించిన మహిళా పోలీసులతో అన్ని అంగన్వాడి సెంటర్లలో చిన్నపిల్లలకు గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన పౌష్టికాహారం సకాలంలో అందించే విధంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్. రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి. సూరజ్ గనోరే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీలోని గర్భిణీ స్త్రీలకు చిన్నపిల్లలకు రక్తహీనత లేకుండా మీ పరిధిలో గ్రామ సచివాలయాలకు సంబంధించిన మహిళా పోలీసులు ఎప్పటికప్పుడు పరివేక్షించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు. బాపన్న దొర. ఎం వి ఆర్ కుమార్ బాబు. వీర కిషోర్. చిన్న బాబు. రత్న కుమారి. సిడిపివోలు. సంధ్యారాణి. ప్రసన్న. దీప్తి. లక్ష్మీ. అన్ని గ్రామ సచివాలయాలకు సంబంధించిన మహిళా పోలీసులు. అంగన్వాడి సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



## తరగని అభిమానం

బిక్కవోలు ప్రభాత వార్త నవంబర్22.: సుమారు 30 సంవత్సరాలు పైగా వైద్యుడు గా ప్రజలలో గుర్తింపు ఉన్న అనపర్తి ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి పై ప్రజల లో గౌరవం ఎప్పుడూ ఒకేలా ఉంది.ప్రాక్టీస్ మొదలు పెట్టింది తొలినాళ్లలో10రూపాయల ఫిజు తీసుకొని వైద్యం అందిస్తూ ఉన్న ఆయనకు నియోజక వర్గం నాలుగు మండలాల లో అంతులేని అభిమానులు వున్నారు.ఆ అభిమానం ఇప్పుడు గడప గడప కు మన ప్రభుత్వం లో గడప గడప కు తిరుగుతున్నప్పుడు బయట పడుతుంది. ఒక పక్క ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల ఫలితం,మరో పక్క డాక్టర్ గా ఆయన పొందిన ప్రజాబిమానం కలసి ఇప్పుడు ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారు. రంగంపేట మండలం లో ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి గడప గడప కు తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకొనెప్పుడు వస్తున్న స్పందన చూసి మేధావులు సైతం ఆశ్చర్య పోతున్నారు. వయసు,పార్టీ ల తో పని లేకుండా జనం ఆయన వెంట నడుస్తున్నారు. ఆయన వస్తున్నారని తెలిసి వంద సంవత్సరాల శతాధిక వృద్ధురాలు చురుకుగా ఆయన కు ఎదురెళ్లి కౌగిలించుకుని బాబూ బాగున్నవా అని ఆప్యాయంగా ఆయనను పలుకరించడం అందరిని ఆశ్చర్య పరచింది. గత 30 సంవత్సరం లుగా ఎమ్మెల్యే వద్ద వైద్య సహాయం పొందుతూ ఉన్న ఆమె ఆ విధంగా ఆయనను దీవించడం డాక్టర్ గా ఎమ్మెల్యే గా ఆయనకు తృప్తి నిచ్చింది. వైద్యుడు గా ఆయన సంపాదించిన మంచి పేరు రాజకీయంగా ఆయనకు ఎప్పుడూ తోడు ఉంటుంది.అందుకే ఆయన పని తీరు పార్టీల కు అతీతంగా అభివృద్ధి దిశగా ఉంటుంది.ఎక్కడి కెళ్లినా ప్రజలు ఆయన కు బ్రహ్మరథం పడుతున్నారు.



## కేంద్రబలగాల్లో ఉద్యోగ అవకాశాలకు పోలీసు శాఖ చేయుత




చింతూరు ప్రభాతవార్త నవంబరు:22 కేంద్రబలగాల్లో చేపట్టబోయే ఉద్యోగ నియామకాల్లో అవకాశాలు పొందేలే యువతను ప్రోత్సాహించటానికి పోలీసుశాఖ కసరత్తు చేస్తుందని అందులో భాగంగా ఏ ఎస్ ఆర్ జిల్లా చింతూరు రంపచోడవరం డివిజన్ పరిదిలోని ముంపు భాదిత ప్రాంతాలలొ వున్న యువత సిఐయస్ఎప్,బియస్ఎప్,ఏఆర్ యస్ యస్ బి,ఐటిబిటిలొ కానిస్టేబుల్ ఎంపికల కోసం పోటి పరిక్షల్లో యువత పాల్గొనటంతో పాటు ఉతిర్ణత సాదించెలా శిక్షణ ఇవ్వటానికి పోలీసుశాఖ కృషి చేస్తున్నట్లు చింతూరు ఏ ఎస్ పి మహేశ్వరరెడ్డి మంగళవారం నాడు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తెలిపారు. చింతూరు రంపచోడవరం పోలీను సబ్ డివిజన్ పరిదిలొ వున్న ఎస్టి,ఎస్సీ,బిసి,ఓబిసి,యువతకు కూడా అవకాశం కల్పిస్తున్నమని ఈ నెల 30 వ తేది లొపు యువతి యువకులు తమ తమ అప్లికేషన్లు పొలిస్ స్టెషన్ పరిదిలొ ఉచితంగా ఆన్లైన్ చేసుకోవచ్చని పరిక్ష వ్రాయటానికి కావలసిన ఉచిత శిక్షణ భోజన వసతి కల్పిస్తామని ఈ సదావకాశాన్ని యువత ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

## యువకుడు ఆత్మహత్య

ఏలేశ్వరం నవంబర్ 22 (ప్రభాతవార్త): స్థానిక రాజమండ్రి కాలనీకి చెందిన నక్క దుర్గారావు (26) వివిధ వ్యాధుల బారినపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. ఏఎస్ఐ సుబ్బిరెడ్డి తెలిపిన వివరాలను ఎలా ఉన్నాయి. దుర్గారావు ప్రేమ వివాహం చేసుకొని హైదరాబాదులో స్థిరపడి అక్కడ క్యాన్సరు వ్యాధి రావడంతో స్వగ్రామమైన ఏలేశ్వరం వచ్చి కాపురం ఉంటున్నాడు. ఇటీవల కొంత కాలం క్రితం అతనికి టీబి రావడంతో డాక్టర్ చూసిన మేరకు దాంపత్య జీవితానికి దూరంగా ఉండటంతో మనస్థాపన గురై ఉరేసుకున్నట్లు ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని ఆయన తెలిపారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు ఆయన తెలిపారు.



## ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వరుని తీర్ధ కావిడి మహోత్సవం... నది జల కళాశాలలతో పాల్గొన్న సువాసిని మహిళలు..

శంఖవరం: నవంబర్ 22 ప్రభాతవార్త మండలంలోని కత్తిపూడి గ్రామంలో పంతం వారి మెట్టపై వేంచేసి ఉన్న స్వయంభు శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద కార్తీక మాసం పర్వదినాలు మరియు షష్టి మహోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం తెల్లవారుజాము నుండి సుబ్రహ్మణ్య స్వామి ఉత్సవ కావడి మహోత్సవంలో భాగంగా ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరణ చేసి తెల్లవారుజామున 4 గంటల సమయం నుండి ఆలయ పూజారి సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో స్వామివారి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలతో పాటు మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, బిల్వార్చన, అష్టోత్తరం నిర్వహించి స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించిన అనంతరం సుబ్రమణ్య స్వామి మాల దారులతో కావిడి మహోత్సవం ప్రారంభించి గ్రామ పురవీధుల్లో డప్పులు, వాయిద్యాల మేళ తాళాలతో సుమారు 108 మంది మహిళలు కళశాల నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా గ్రామోత్సవం నిర్వహించి స్వామివారి సన్నిధికి చేరుకుని స్వామివారికి అభిషేకాలు ద్వారపూడి గురుస్వామి ద్వారా



ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కేలంగి నూకరాజు, జీలకర్ర లక్ష్మణరావు, మాదేపల్లి మహేష్, గౌతు దొరబాబు, జీలకర త్రిమూర్తులు జీలకర్ర విష్ణు, ఒరుగంటి పెద్దకాపు, మల్లిపాం బాబులు, కోలా స్వామి, కోటిలింక పెదరాంబాబు, కందా అప్పారావు బర్ల అప్పారావు వెన్న కోటి పవన్ మణికంఠ సుబ్రహ్మణశ్వర స్వామి మాలదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ధాన్యం కొనుగోలుకు గోనెసంచులు ఇవ్వండి..

## తహసీల్దార్ వై. వి.సుబ్రమణ్యాచారి

రాజవొమ్మంగి, నవంబరు 22, ప్రభాతవార్త : వచ్చే నెల ఒకటో తేదీ నుండి ప్రారంభమయ్యే ప్రభుత్వ ధాన్యం కొనుగోలుకు కాళీ గోనె సంచులు జి.సి.సి.డీలర్లు, సేల్స్ మెన్లు ఇవ్వాలని మండల తహసీల్దార్ వై. వి.సుబ్రమణ్యాచారి అన్నారు. రాజవొమ్మంగి తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం డీలర్లు, సేల్స్ మెన్లు తో సమావేశం జరిగింది. రాజవొమ్మంగి మండలంలో లబ్బర్తి, దాకరాయి, రాజవొమ్మంగి, దూసరపాము, జడ్డంగి, కోమరాపురం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంచులు అవసరం కాబట్టి ఈ నెల లో డిపోలల్లో బియ్యం అమ్మిన పిదప ఉన్న సంచులు ఇవ్వాలని తహసీల్దార్ అన్నారు. సాధారణ రకం 100 కిలోలు రూ. 2,040లు, ఏ గ్రేడ్ రకం రూ.2,060లు అని తహసీల్దార్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అల్లు సత్యనారాయణ, విఆర్వో లు, డీలర్లు, సేల్స్ మెన్లు పాల్గొన్నారు..



C.No.952/2022/KAUDA Dt:21.11.2022

పబ్లిక్ నోటీసు

కాకినాడ పట్టణాభివృద్ధి సంస్థ కార్యాలయము

[illegible]

వాస్తులు: ఉత్తరం : LP నం. 151A/1994లో పార్క్ స్థలం; తూర్పు : 40' - 0" వెడల్పు ఉన్న CC రోడ్డు; దక్షిణం : : L.P No.9/1995 ప్రకారం పార్కింగ్, పడమర : 40' - 0" వెడల్పు ఉన్న CC రోడ్డు

సం/- కె.సుబ్బారావు, వైస్‌ఛైర్మన్, కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, కాకినాడ

## మామిడాడ గ్రామంలో అగ్నిప్రమాదం

పెదపూడి, నవంబర్ 22, ప్రభాతవార్త : అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం మామిడాడ గ్రామంలో అంబేద్కర్ కాలనీ ఎస్సీ పేటలో అర్ధరాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. ఎస్సీ పేటలో 7 నెలల గర్భిణీ స్త్రీ మరియు వృద్ధురాలు ఓ చిన్న గుడిసెలో నివాసం ఉంటున్నారు. అయితే అగ్ని ప్రమాదంలో చిన్న గుడిసె చిక్కుకుంది. ప్రమాదంలో చిక్కుకొని దురదృష్టవశాత్తు వృద్ధురాలు మృతి చెందింది. పూర్తిగా మంటల్లో కాలిపోయింది. గర్భిణీ స్త్రీ మాత్రం సురక్షితంగా బయటపడింది. పూర్తిగా ఇల్లు దగ్ధమై కట్టుబట్టలతో మిగిలారు. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ అనపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు తమ నేతలకు ఆదేశాలు జారీ చేశారు. ఆ మేరకు పార్టీ నేతలు ఆ ప్రాంతంలో పర్యటించి అగ్ని బాధితులను పరామర్శించారు. అనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త రావాడ నాగు బాధితురాలికి రూ 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సాయం అందించిన వారిలో మామిడాడ గ్రామ జనసేన అధ్యక్షుడు కళ్యాణ్, అశోక్, సుంకర బుజ్జి, జన సైనికులు పాల్గొన్నారు.

## జిబిఆర్ లో ఆచార్య పి.వి.అరుణాచలం స్మారక అవార్డు 2022 ప్రదానోత్సవ వేడుక...

అనపర్తి నవంబర్ 22 ప్రభాతవార్త : అవార్డు అందుకున్న గణిత అవధాని... గణిత శాస్త్ర పాఠ్యపుస్తక రచయిత... జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత... తోటకూర సాయి రామకృష్ణ...అనపర్తి జిబిఆర్ విద్యాసంస్థల సెమినార్ హాల్ నందు మంగళవారం రామానుజన్ మేథమెటిక్స్ అకాడమీ ఆద్వర్యంలో గణిత మేధావి... ఆచార్య పి.వి.అరుణాచలం స్మారక అవార్డు - 2022 ప్రదానోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. జిబిఆర్ విద్యాసంస్థల సెక్రటరీ %ఁ% కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి (కొండబాబు) అధ్యక్షతన జరిగిన సభలో మహర్షి సాగర్ సారధ్యంలో ఆచార్య పి.వి.అరుణాచలం స్మారక అవార్డు 2022ను గణిత అవధాని... గణిత శాస్త్ర పాఠ్యపుస్తక రచయిత... జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత... తోటకూర సాయి రామకృష్ణకు స్థానిక శాసనసభ సభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి చేతుల మీద అకాడమీ ప్రతినిధులు ప్రధానం గావింపచేయించారు.



## ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో పలు సామజిక వర్గాల ప్రజలకు కార్తీక వన సమారాధన



రావులపాలెం, నవంబరు 22, (ప్రభాతవార్త) : రావులపాలెం మండలం రావులపాడు శివారు మల్లాయిదొడ్డి వద్ద కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం జరిగిన వన సమారాధనలోఎమ్మెల్యే జగ్గిరెడ్డి స్వయంగా భోజనాలు వడ్డించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ కార్తీక మాసంలో నిర్వహించే వన సమారాధనలు ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. వైసీపీ శ్రేణులతో పాటు నియోజకవర్గంలోని వివిధ సామాజిక వర్గాల ప్రజలతో చెందిన వారితో కలిసి వన భోజనాలు ఏర్పాటు చేసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ అన్న సమారాధనకు కొత్తపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఆట పాటలతో సందడి చేశారు.

## రేబిస్ తో వైసిపినేత..సర్పంచ్ భర్త మృతి



రాజవొమ్మంగి, నవంబరు 22, ప్రభాతవార్త : రాజవొమ్మంగి మండలం వాతంగి పంచాయతీ సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి భర్త వైసీపీ నేత భీమిరెడ్డి జనార్దన్ రాంబాబు (నాని) రేబిస్ తో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతూ మంగళవారం మరణించారు. గత నెల 27వ తేదీన వాతంగి గ్రామంలో భీమిరెడ్డి నానితోపాటు మరో నలుగురుని పిచ్చికుక్క కరిసింది. నానిని ముక్కు పెదవుల మధ్య కరవడంతో జెడ్డంగి పీహెచ్ సి కి తీసుకువచ్చారు. డాక్టర్ సుజి పెదవుల ప్రాంతంలో కుట్లు వ్యాక్సిన్ వేసామని తెలిపారు. ఏలేశ్వరం వెళ్లి ఇమినో గ్లోబిన్ అనే ఇంజక్షన్ ను వేసుకోవడం జరిగిందన్నారు. మూడు డోసులు వ్యాక్సిన్ పూర్తయిందన్నారు. ఈనెల 24న నాలుగో డోసు వేసుకోవాలన్నారు. ఈ నెల 20న జెడ్డంగి పీహెచ్ సి కి నాని వచ్చి ఆహారపదార్థాలు తీసుకొంటే ముక్కు నుండి వస్తున్నట్లు తెలపడంతో కాకినాడ రిఫర్ చేసామన్నారు. అక్కడ వైద్య సేవలు పొందుతూ మరణించారు. వైసిపి నేత మృతి పట్ల మండల కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, జెడ్ పి టి సి వడుగుల జ్యోతి, వైస్ ఎంపీపీ జుర్రా రాజేశ్వరి, మండల కో అప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సర్పంచులు దాసరి నాగేశ్వరరావు, సవిరాల చంద్రుడు, అగురి సుబ్బలక్ష్మి, మిరియాల గనిలక్ష్మి, సత్యవతి, తొంటా అదిరాజు, కె. సూరిబాబు, అర్జున్ , జాన్ బాబు, సింగిరెడ్డి రవి, గణజాల తాతారావు, అంకం రవి, పలువురు నాని మృతదేహం వద్ద నివాళులు అర్పించి కుటుంబీకులను పరామర్శించి సంతాపం తెలిపారు

## కోపరేటివ్ మద్యం అవకవతలపై ఎమ్మెల్యే గొల్లపల్లి కి ఫిర్యాదు..

యానం నవంబర్ 22, ప్రభాతవార్త: యానం నియోజకవర్గం కోపరేటివ్ ద్వారా నిర్వహిస్తున్న మద్యం షాపులు అవకతవకలపై ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కు సామాజిక కార్యకర్తలు హరిప్రసాద్,పెసలు వెంకటేష్ లు ఫిర్యాదు చేశారు .యానాం మొత్తంలో ఉన్న 3 కోపరేటివ్ మద్యం దుకాణాలు ఉండగా వీటిలో ఎమ్మార్పీ ధరలకు మించి ప్రతీ బీరు బాటిల్ పై రూ. 10,180 ఎం ఎల్ బాటిల్ పై రూ.20, ఫుల్ బాటిల్ పై రూ.80 నుండి రూ.100 అదనంగా వసూలు చేస్తూ ప్రజల్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గొల్లపల్లి ని కోరారు.




## కడియపులంకలో భారీ అన్నదానం



కడియం, నవంబర్ 22( ప్రభాతవార్త) నిత్యం భక్తులతో కిటకిటలాడుతూ,హుండి లేని ఆలయంగా ప్రసిద్ధిగాంచిన కడియపులంక హరి హర క్షేత్రంలో మంగళవారం భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. కార్తీక మాసం నెల రోజులు ఆలయ సముదాయంలో ఆయా సోమివార్లకు అభిషేకములు, విశిష్ట పూజలు జరుగుతాయని, అలాగే ప్రతి యేట అన్నదాన కార్యక్రమాన్ని భారీగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మార్గాని సత్యనారాయణ తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమానికి కడియం, ఆలమూరు మండలం నుండి వేలాది మంది రైతులు, పూల వ్యాపారస్తులు, మహిళలు విచ్చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో "మీట్ ది లీడర్"

గండేపల్లి నవంబర్ 22( ప్రభాతవార్త): స్థానిక సూరంపాలెంలోని ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో"మీట్ లీడర్" అనే కార్యక్రమం ఇన్ఫోటెక్ వ్యవస్థాపకులు "ఫైర్ సైడ్ చాట్ విత్ డా బి.వి.ఆర్.మోహన్ రెడ్డి తో నిర్వహించినట్లు కళాశాల ఛైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో డా బి.వి.ఆర్.మోహన్ రెడ్డి రచించిన "ఇంజనీర్ ఇన్ ఇండియా" అనే పుస్తకంలోని అనేక ఆసక్తికర అంశాలను వివరిస్తూ ఆయన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. అంతేకాకుండా ప్రతి వ్యక్తి ఇంజనీరింగ్ లోని ఎమర్జింగ్ టెక్నాలజీస్ నేర్చుకుంటూ ఎంటర్ ప్రెన్యూయర్గా మారడానికి కావలసిన అనేక అంశాలను విద్యార్థులతో చర్చించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన అనేక అంశాలకు సమాధానాలను విశదీకరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ మేనేజ్మెంట్ ఎం. వి.హరనాథబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం.సతీష్, డైరక్టర్ డాఎస్.శంభుప్రసాద్, ప్రిన్సిపాల్ డా కె. సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ డా జి. నరేష్, డీన్ - ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ డా ఎం. రాధికామణి, వివిధ విభాగాధిపతులు విద్యార్థులు పాల్గొన్నారు.




## వనభోజనాల వేదికగా కులస్తుల ( సంఘటిత ) సందడి



అయినవిల్లి , నవంబర్ 22 ( ప్రభాత వార్త ) : అనుకూలమైన వనంలో బంధుమిత్రుల కలయిక. లక్ష్మీ దేవి స్వరూపంగా భావించే ఉసిరి చెట్టుకు పూజలు. అక్కడే వంటలు, ఆటలు, పాటలు, భోజనాలు.. ఓ వైపు ఆధ్యాత్మిక వాతావరణం. మరోవైపు ఆహ్లాదకరమైన సమారాధనం.. ఇదీ కార్తీక మాస వనభోజనాల ప్రత్యేకం. గతంలో ఇలా జరిగిన వన భోజనాల రూపు నేడు మారింది. ఒక కులానికి చెందిన వారంతా ఒక చోటకు చేరుతున్నారు.రాజకీయాలు, ఆర్థిక తారతమ్యాలకు అతీతంగా వనభోజనాల్లో ఐక్యతారాగం పాడుతున్నారు. ఉత్తేజపూరిత ప్రసంగాలు చేస్తున్నారు. తమ కులస్థులు ఉన్నత స్థాయికి ఎదిగే ప్రణాళికలు వేస్తున్నారు. కుల జనోద్ధరణ కోసం కార్తీక వనభోజనాలను వేదికగా చేసుకోవడం ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో దాదాపు 20 ఏళ్ల క్రితమే మొదలైంది.అది ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ట్రెండ్గా మారింది. కులస్థులను సంఘటితం చేసే సంకల్పంతో సమారాధనలు జరుగుతున్నాయి. తమ కులంలో ఆర్థికంగా వెనుకబడిన వారికి చేయూత నిచ్చే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సమాజంలో ఎదుగుతున్న వారికి వెన్నుదన్నుగా ఎలా ఉండాలి అనే ప్రణాళికలు కూడా వేస్తున్నారు.మాసాల్లో కార్తీకమాసానిది ప్రత్యేకం. శివకేశవులు ఆరాధన, ఉపవాస నియమాలు, పుణ్యతీర్థాల్లో స్నానాలు, ఆలయాల సందర్శనలు, వివిధ మాల ధారణలు మరో పక్క వనభోజనాల సందడి కనిపిస్తూ ఉంటుంది. ఇలా అన్నీ కలసిన కార్తీకం మానసిక ఉల్లాసాన్నిస్తుంది. అయినవిల్లి మండలం కె. జగన్నాధపురం గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ మేడిశెట్టి ఉషారాణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శెట్టిబలిజ కులస్తుల కార్తిక వనభోజన కార్యక్రమం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వనభోజనాలకు మండలంలోని నలుమూలల నుంచి వందలాది మంది శెట్టిబలిజి యువకులు , వృద్ధులు ,మహిళలు,చిన్నారులు హాజరయ్యారు. రాజకీయ పార్టీలకు అతీతంగా శెట్టిబలిజ నాయకులు పాల్గొని సర్పంచ్ ఉషారాణి శ్రీనివాస్ దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ వనభోజనాలకు వివిధ గ్రామాల శెట్టి బలిజ యువత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపో నందు ప్రయాణికుల సంతోష వారోత్సవాలు

రామచంద్రపురం నవంబర్ 22 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా ఏ.పీ.ఎస్ ఆర్టీసీ నిర్వహిస్తున్న ప్రయాణికుల సంతోష వారోత్సవాలు నవంబర్ 21 తేదీ నుండి నవంబర్ 27వ తేదీ వరకు జరుగుచున్నవి.కార్యక్రమంలో భాగంగా ఈరోజు రామచంద్రపురం ఆర్టీసీ డిపో మేనేజర్ కె వెంకటేశ్వర్లు సిబ్బందితో మీటింగ్ నిర్వహించడం జరిగింది.డిపో మేనేజర్ మాట్లాడుతూ పరిశుభ్రమైన మంచి కండిషన్ లో ఉన్న బస్సులను మాత్రమే నడపాలని,ఆర్టీసీ ప్రయాణికుల పట్ల గౌరవంగా మెలగాలని,అలాగే స్త్రీలకు కేటాయించిన సీట్లలో వారినే కూర్చునేలా చూసుకోవాలని,వారు చెయ్యి పెట్టి ఆపిన చోట బస్సు ఆపి ఎక్కించుకోవాలని,ఆర్టీసీ స్టేజ్ తో సంబంధం లేకుండా ప్రయాణికులు కోరిన చోటే దింపాలని,సమయపాలన పాటిస్తూ ప్రయాణికులను గమ్యస్థానాలకు క్షేమంగా చేరవేయాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది,గ్యారేజ్ సిబ్బంది,ట్రాఫిక్ సూపర్వైజర్లు,సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు..!



## అండర్ 14 ,17 లకు జగ్గంపేట విద్యార్థులు ఎంపిక

జగ్గంపేట నవంబర్ 22 ప్రభాతవార్త : తూర్పుగోదావరి జిల్లా అండర్ 14 అండర్ 17 స్కూల్ గేమ్ లో జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు 10 మంది జిల్లా స్థాయికి ఎంపిక అవడం జరిగింది కబడ్డీ కోకో త్రోబల్ ఆటలలో ప్రతిభ కనబరిచిన పోటీలకు ఎంపిక అయినారు కాకినాడ డీఎస్సీఎ గ్రౌండ్లో జరిగే జిల్లాస్థాయి పోటీలలో పాల్గొంటారు వీరికి గ్రామ పెద్దలు గ్రామ ఉపసర్పంచ్ బండారు రాజా విద్యకమిటీ చైర్మన్ కాపారపు వెంకటరమణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వి వి సత్యనారాయణ ఇన్చార్జ్ హెచ్ఎం జోగేశ్వరరావు సీనియర్ ఉపాధ్యాయులు పాండవులు అప్పారావు రామకృష్ణ కృష్ణమోహన్ శంకరాచార్య పిడి మురళి కుమార్ శివ పాఠశాల సిబ్బంది విద్యార్థులకు అభినందనలు తెలియజేసినారు అండర్ 14 విభాగానికి ఎం వి డి మహాలక్ష్మి (కబడ్డీ కోకో) కే అంజలి (కబడ్డీ) డి సాగరిక (కబడ్డీ) అండర్ 17 విభాగంలో ఎస్ కె అబ్దుల్ కలాం ఎం శ్యామ్ (కబడ్డీ) పి భవాని జి సాద్వికల విభాగంలో జి సాయి కల (కబాడీ) విభాగంలో సిహెచ్ మేరి పి రాణి త్రోబాల్ విభాగంలో పాల్గొంటారు.



## హౌసింగ్ బోర్డ్ కాలనీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

రాజమహేంద్రవరం సిటీ, నవంబర్ 22, ప్రభాతవార్త : వైసిపి ప్రభుత్వం హయాంలో రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పేర్కొన్నారు. మంగళవారం లాలాచెరువు హౌసింగ్ బోర్డ్ కాలనీ వద్ద గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ముఖ్యఅతిథిగా హాజరై సంబంధిత అధికారులతో కలిసి కార్యక్రమానికి హాజరయ్యారు. వైయస్సార్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ అమలు చేసిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. రాజాకు పెద్ద ఎత్తున కాలనీవాసులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడారు. రాజమహేంద్రవరం లాలాచెరువు హౌసింగ్ బోర్డ్ కాలనీ ఏర్పడింది దాదాపు 30 ఏళ్లకు పైగా అవుతుందన్నారు. అయితే కథ ప్రభుత్వాలు హౌసింగ్ బోర్డ్ కాలనీ అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందన్నారు. గత టిడిపి ప్రభుత్వం హయాంలో ఐదేళ్ల సంవత్సర కాలంలో లాలాచెరువు గ్రామాభివృద్ధికి కేవలం 67.79 లక్షల రూపాయలు మాత్రమే ఖర్చు చేశారని వివరించారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన మూడున్నర ఏళ్లలో గ్రామాభివృద్ధికి 14.34 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.



## జీతాలు ఇప్పించాలంటూ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి కి వినతిపత్రం

రావులపాలెం, నవంబరు 22 (ప్రభాతవార్త) : పదకొండు నెలలుగా జీతం రాక కనీస అవసరాలు తీర్చుకోలేని పరిస్థితిలో ఉన్నామని పంచాయితీ రాజ్ ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్లు/సైట్ ఇంజనీర్లు సోమవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డిని కలిసి వినతపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగ్గిరెడ్డి మాట్లాడుతూ వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషిచేస్తానన్నారు తెలిపారు. వినతిపత్రం సమర్పించిన వారిలో జిల్లా ప్రెసిడెంట్ ప్రమోద్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ మద్రి రాజీవ్, బాలిన గోపాలకృష్ణ,సతీష్ కుమార్,మణిదీప్, ప్రసాద్ వివిధ మండలాల టెక్నికల్ అసిస్టెంట్లు ఉన్నారు.



## రాష్ట్రా స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన విద్యార్థులు..

అంబాజీపేట, నవంబర్ 22, ప్రభాతవార్త : మండలంలోని అంబాజీపేట జడ్పి హైస్కూల్ నకు చెందిన విద్యార్థులతో పాటు పలు హై స్కూల్ లకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైనట్లు తైక్వాండో సీనియర్ కోచ్ పితాని త్రిమూర్తులు తెలిపారు. స్థానిక జెడ్పీ హైస్కూల్లో రాష్ట్ర పోటీలకు ఎంపికైన క్రీడాకారులను పలువురు మంగళవారం అభినందించారు. ఈ నెల 21వ తేదీన ఉమ్మడి జిల్లా డీఎస్ఏ స్టేడియంలో స్కూల్ గేమ్స్ సెక్రెటరీ, తైక్వాండో జాయింట్ సెక్రెటరీ బి.అర్జునరావు, కె. సత్యనారాయణ,తరుణ్, పి. త్రిమూర్తులు,డి. సత్యనారాయణల ఆధ్వర్యంలో అండర్-14, 17 విభాగాల్లో తైక్వాండో స్కూల్ గేమ్స్ సెలక్షన్స్ నిర్వహించారు. అండర్-14 విభాగంలో ఆర్.దివ్యశ్రీలక్ష్మి, పి. రోహిత్, బి. హేమ ప్రితిక్, సీహెచ్.ఎం.ఎన్.సతీష్ లు, అండర్-17లో ఎం.ఉమామహేశ్వరిలు అత్యంత ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. అండర్-14, 17 బాలురు, బాలికల విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో పలువురు నిలిచారన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను హెచ్ఎం బీర హనుమంతరావు, పీఎంసీ కమిటీ సభ్యులు, స్థానిక క్రీడాకారులు అభినందనలు తెలిపారు.



## చిన్న చిన్న బుర్రల్లో పెద్ద పెద్ద ఆలోచనలు..

అంబాజీపేట, నవంబర్ 22, ప్రభాతవార్త : చిన్నారులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు పాఠశాలలలో ఏర్పాటు చేస్తున్న సైన్స్ఎగ్జిబిషన్ల విద్యార్థులు ఎంతగానో ఉపయోగపడతాయని గ్రామ సర్పంచి జల్లి బాలరాజు అన్నారు. పుల్లేటికుర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ.వి.ఎల్. ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులచే ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను సర్పంచ్ బాలరాజు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్.ఎం. ఎ.వి.ఎల్. ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్లో 89 విభాగాలలో వివిధ అంశాలను స్వయంగా తయారు చేశారన్నారు. చిన్న చిన్న బుర్రలో పెద్ద పెద్ద ఆలోచనలు చేసే సమయం ప్రాథమిక విద్యా దసేనని, ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థుల దృష్టిని మళ్లించగలిగితే సమాజాభివృద్ధికి ఎంతో తోడ్పడతారన్నారు. ఓజోన్ పొరకు నష్టం జరిగితే, భూమిపై సంచరించే జీవరాశులకు జరిగే నష్టమును వివరిస్తూ చేపట్టిన ఆవిష్కరణ ఆకట్టుకుంది. అలాగే నీటి ప్రాధాన్యత వివరిస్తూ భూగర్భ జలాల నిల్వలు, నదులపై ప్రాజెక్టులు నిర్మాణం, వర్షపు నీటిని నిల్వ చేసే విధానం, పర్యావరణ కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, మానవ శరీరంలో అతి ప్రధానమైన గుండె, కాలేయం అవయవాల పనితీరు, రైల్వే ట్రాక్, సిగ్నల్, సెన్సార్ వాహనాలు, సెన్సార్ క్లీనర్, రోబో టెక్ పరికరాలను తయారుచేసి సైన్స్ ఎగ్జిబిషన్లో పెట్టిన ఆవిష్కరణలు పలువురిని ఆలోచింపజేశాయి.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps